# ఎంగిళ్ళ విందు

వరహాలుగారు మునిసిపాలిటీ మురుగ్గుంటలో అలవోకగా గుర్రు కొడుతున్నారు. అంతలో ఆయన సంతానం గునగునా పరుగున వచ్చి మీదబడి ముట్టల్తో పొడుస్తూ "లెండి నాన్నారూ" అంటూ గారంగా లేపటం మొదలెట్టాయి. ఆయన చిరాగ్గా పొర్లుతూ "ఏమిట్రా అల్లరి" అని కసిరారు.

అంతలో అంత దూరంలో నుండే వారి యిల్లాలు గుర్రుగా గుర్ గుర్ మంది... "అబ్బబ్బ! మీ కెప్పుడూ నిద్రే— లెండి లెండి! గాంధీగారి వీధిలో ఎర్రమేడ ముందు పెద్ద పందిరి వేశారట—పెళ్ళో..చావో— మనుషులందరూ విందులు తింటారు గదా— వాళ్ళు పారేసిన ఏంగిలాకులతో మనం విందులు చేసుకుందాం.. లెండి త్వరగా"

*ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రష్యన్ మహాకవి, రచయిత అయిన పుష్కిన్ పేరుతో మాస్కో నగరంలోనే పదహారు రోడ్లున్నాయి. అదే విధంగా గోర్కి పేరున మాస్కోలో పదమూడు వీధులున్నాయి. దీనివల్ల ఏ రోడ్డు ఎటు పోతుందో తెల్సుకోవటం కొంచెం చికాకు అన్పించినా, వారి యెడల రష్యన్లకు ఎంత ప్రేమ, భక్తి, గౌరవం వున్నాయో తెలుస్తుంది.*

ఎంగిళ్ళ విందు అనగానే వరహాలుగారు యధాశక్తిగా ఎగిరి గంతేసి భార్యా పిల్లలతో బయల్దేరారు

దోవలో వంగిపోయిన ఎలక్ట్రీ స్తంబం పక్కగా—గజ్జి సర్వభౌభౌమనే రావుగారు, తన మొండి తోకను బిళ్ళ గోచీ లా గుత్తంగా కాళ్ళ మధ్య దోపుకుంటూ ఎదురయారు. ఆయన వీళ్ళను చూసీ చూడగానే పళ్ళికిలిస్తూ—

"ఏవండోయ్ వరహాలు గారూ! ఎక్కడికీ కళత్ర పుత్ర మిత్ర పరివార సమేతంగా బయల్దేరారూ—విందుకా?" అనడిగారు.

స మూ ఖ్య

"అవును, ఎంగిళ్ళ విందుకండీ—గాంధీ గారి వీధిలో ఎర్రమేడ ముందు పెద్ద షామియానా వేశారుట! పందిళ్ళకూ విందులకూ ప్రాస న్యాయం ఉండనే వుంది. మనకు ఎంగిళ్ళవిందు దొరక్కపోదు" అని వరహాలు గారు విందుల్ల మీదుగా సాహిత్య వ్యాసంగానికి పూనుకున్నారు. సాహిత్యానికీ జీవితానికీ మధ్యన ఎంతదూరం ఉండాలి అనే విషయంమీద వీరు గంటల తరబడి వాదించగలరు.. ఆ సబ్జెక్టులోకి వెళితే వారు వళ్ళు మరిచి పోతారన్న సంగతి తెలుసుగాబట్టి శ్రీమతి వరహాలుగారు ముఖం లేక ముట్టి చిట్లిస్తూ—

"సరిసరి! ఆయన మాటలు వింటూ కూచుంటే మనకు కడుపు నిండేనా? రండి అన్నగారూ" అంటూ బయల్దేరదీసింది.

అంతా కలిసి బయల్దేరారు.

దోవలో—పురపాలక రాజవీధి నడిమధ్యన గోస్వామిగారు స్వ+అర్థ నిమీ

లిత నేత్రాలతో(పామరభాషలో మాగన్నుగా) మఠం వేసుక్కూర్చున్నారు. వారిని చూడగానే యావన్మందీ అంజలి బద్ధులయారు.

ఇక్కడ గోస్వామిగారి మహత్యాలు అప్రస్తుతమే ఐనా ప్రస్తుతించక పోతే అపచారం ! మచ్చుకు...శ్రీవారు కర్మసన్యాసం చేసి చాంద్రాయణంగా చెత్త కుండీలలో దొరికే చిత్తుకాగితాలు, ఎంగిలాకులు వగైరా మాత్రమే సేవిస్తుంటారు. అయినా శ్రీవారి అపఘనం ఈగవాలినా-ఆ మాటకొస్తే జారీగవాలినా-జారిపోయేటంత నునుపు దేరి వుంటుంది. అదే పల్లెల్లో పాటుబడే రైతుల బసవన్నలు -తమ ఆసాములు వాములకొద్దీ పచ్చగడ్డి, జనపకట్టె, ఉలవదాణా వగైరాలు మెక్కబెడుతున్నా - బక్కచిక్కి ఉంటాయి. ఈ విపరీతాన్ని గోస్వామి వారి దివ్యదృష్టికి తేగా వారు చిదానందంగా నిట్టూరుస్తూ "అంతా ఖర్మనాయనా!" అని సెలవిచ్చారు ఔను మరి ! దుక్కి టెద్దులు పొద్దస్తమానం పొలాల్లో కర్మ చేస్తుండబట్టేగదా అవి తెగ తింటున్నా ఎముకల గూళ్ళ లాగే మిగిలి పోతున్నాయి.

ఇంతటి కర్మయోగి పుంగవుణ్ని సభక్తికంగా ఎంగిళ్ళ విందుకు ఆహ్వానించారు వరహాలు గారూ, గజ్జి సర్వభౌభౌమనేరావు గారూ. వారి వినతులాలించి శ్రీవారు గూడా బయల్దేరారు.

గాంధీవారి వీధిలో ఎర్రమేడ ముందు పెద్ద పందిరి వేసిన సంగతి ఎలా తెలిసిందో గానీ ఆ బస్తీలోని పందులకూ. కుక్కలకూ గోస్వామివారి శిష్యగణానికీ - అందరికీ తెలిసింది. అన్నీ ఆ వైపుగా ఎంగిళ్ళ విందు దొరుకుతుందని చొంగ కార్చుకుంటూ బయల్దేరాయి.

ఈ హడావుడి అయిదారుగురుఅడుక్కునే వాళ్ళు (అందులో ఇద్దరు అనధికారులని అధికార వార్త!) గూడా విషయం పసిగట్టి గాంధీగారి వీధిలో ఎర్రమేడ ముందు వేసిన పందిరికి సమీపంలో వున్న చెత్తకుండీ చేరువకు చేరుకున్నారు.

*  *  *

నిజమే...అక్కడ రంగురంగుల షామియానా వేసిన మాట నిజమే! కానీ అక్కడ మనుషులెవరూ విందు భోజనాలు చేయటం లేదు. షామియానా వేసింది పెళ్ళికో, చావుకో కాదాయె మరి...మరి దేనికటా ?

మహాకవిగారు రచించిన "స్వారాజ్య భారతి" అనే మజా కావ్యాన్ని మన కాబోయే మహానాయకుడు గారు అంకితం పుచ్చుకుంటున్నారు. ఏతత్కృతి స్వీకరణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా అక్కడ పందిరి వేశారు. —అక్కడి రసికులకూ సరసులకూ విందులతో, వినోదాలతో పనిలేదు. కావ్యామృతం గ్రోలే అమరులు వారందరూ*

పసిఫిక్ మహా సముద్రంలో వున్న యాప్ అనే దీవిలోని ప్రజలు మధ్యకన్నం వున్న రాతి చక్రాలను ధనంగా ఉపయోగిస్తారు. పెద్ద చక్రాలకు ఎక్కువ సరుకులు, చిన్న చక్రాలకు తక్కువ సరుకులు అమ్ముతారు. పెద్ద చక్రాలను రోడ్ల మీద దొర్లించుకు పోతారు; చిన్న చక్రాలను మోసుకు పోతారు.